# నేటి సాయంత్రం నుంచి ప్రచారం ఆపేయాలి

- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి

కలెక్టరేట్, నవంబర్ 27: కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఈ నెల 28 సాయంత్రం 5 గంటలకు ముగించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోలింగ్ ము గింపునకు 48 గంటల ముందే రాష్ట్రమంతటా 144 సెక్షన్ అమలులో వస్తుందని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సమావేశాలు, ఇంటింటా ప్రచారం లాంటివి చే యవద్దని సూచించారు. పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు నుంచి సైలెన్స్ పీరియడ్ ఉం టుందని తెలిపారు. మంగళవారం సాయంత్రం 5 గం టల నుంచి ఈ నెల 30 సాయంత్రం 5 గంటల వరకు టీవీ, సోషల్ మీడియాలో సైతం ప్రకటనలు, ప్రచారానికి అనుమతి లేదన్నారు. సైలెన్స్ పీరియడ్‌లో ఎలాంటి సర్వేలు, ఒపీనియన్ పోల్స్, నాయకుల ఇంటర్వ్యూ, ఎన్నికల చర్చలు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే వార్తలను మీడియాలో ప్రసారం చేయడానికి వీలు లేదని స్పష్టం చేశారు. దిన పత్రికల్లో వేసే ప్రకటనలకు ఎంసీఎంసీ ముందస్తు అనుమతి ఉండాలన్నారు. ఎవరైనా వ్యక్తులు లేదా పార్టీలు ఎగ్జిట్ పోల్ నిర్వహించడం, ఫలితాల వివరాలను వెల్లడించడం, పత్రికల్లో ప్రచురించడం, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారం చేయడం, ఇతర మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లడం చేస్తే, ఎలక్ట్రోరోల్ చట్టం ప్రకారం రెండేళ్ల జైలు, జరిమానా లేదా రెండూ ఉంటాయని హెచ్చరించారు. సైలెన్స్ పీరియడ్‌లో మద్యం విక్రయాలను పూర్తిగా నిషేధించామని చెప్పారు. ఇతర ప్రాంతాల వారు 28న సాయంత్రం 5 గంటలలోపు జిల్లాలో నుంచి వెళ్లిపోవాలని కలెక్టర్ ఆదేశించారు.



మాట్లాడుతున్న కలెక్టర్ అనురాగ్ జయంతి

### కౌంటింగ్ విధులపై శిక్షణా తరగతులు

ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు డిసెంబరు 3న నిర్వహించే అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్‌ను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది సిద్ధం కావాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలో కౌంటింగ్ విధులు నిర్వహించే కౌంటింగ్ సహాయ, కౌంటింగ్ సూపర్‌వైజర్లు, మైక్రో అబ్జర్వర్లకు శిక్షణా తరగతులు నిర్వహించి సందేహాలను నివృత్తి చేశారు. తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఎన్నికల కౌంటింగ్ నిర్వహిస్తార ని తెలిపారు. అంతకుముందు ఎన్నికల మాస్టర్ ట్రైనర్లు కౌంటింగ్ విధానం, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కౌంటింగ్ సిబ్బందికి వివరించారు. ఇక్కడ జడ్పీ సీఈవో గౌతంరెడ్డి, ఎన్నికల శిక్షణ పర్యవేక్షణ నోడల్ అధికారి శ్రీనివాసచారి, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461


CHANGE OF NAME

★I, ERA BALAKRISHNA, S/o. Janardhan, R/o. F.No. 104, Rd.No. 2, Shiva Shankar Residency, Vidhyaranyapuri, Karimnagar, T.S. Changed My Name as ERRA BALAKRISHNA, S/o. Janardhan.
NT-313028

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.




# మద్యం దుకాణాల మూసివేత

రాంనగర్, నవంబర్ 27: తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికలు ఈనెల 30న జరగనున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండాముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా వైన్స్, బార్ అండ్ రెస్టారెంట్లు, హోటళ్లలో మద్యం సరఫరా, క్లబ్బులు, స్టార్ హోటల్‌లో మద్యం సరఫరా, మద్యం అందించే దుకాణాల్లో ఈనెల 28 సాయంత్రం 5 గంటల నుంచి ఈ నెల 30 వరకు, తిరిగి డిసెంబర్ 3న అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమం ముగిసేంతవరకు మద్యం దుకాణాలు మూసి ఉంచాలని కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి ఉత్తర్వులు జారీ చేశారు. ఒకవేళ ఏదైనా రీపోల్ జరిగేందుకు ఆస్కారం ఉంటే ఆ రోజు కూడా కమిషనరేట్ వ్యాప్తంగా మద్యం అమ్మకాలు నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ అభిషేక్ మహంతి హెచ్చరించారు.

### ఎన్నికల్లో 144 సెక్షన్ అమలు

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 27: తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 30న రామగుండం పోలీసు కమిషనరేట్‌లో ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా ఎన్నికల నిర్వహణకు 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు రామగుండం పోలీసు కమిషనర్ రెమో రాజేశ్వరి తెలిపారు. ఈ నెల 28వ తేది సాయంత్రం 5గంటల తర్వాత నుంచి డిసెంబర్ 1వ తేదీ ఉదయం 7గంటల వరకు 144 సెక్షన్ అమలుకు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు, గుర్తులు, ప్లకార్డులు ధరించవద్దన్నారు. మైకులు, లౌడ్ స్పీకర్లు వాడరాదని, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, ఉపన్యాసాలు ఇవ్వకూడదన్నారు.

# లారీ ఢీకొని తండ్రీకొడుకులు మృతి

- కరీంనగర్ - జమ్మికుంట రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం
- ఆటోను ఢీకొట్టిన ఇసుక లారీ
- పదిరోజుల క్రితం ప్రసవమైన భార్య
- డిశ్చార్జి అయి ఇంటికి వెళ్తుండగా ఘటన
- అరగంట అయితే ఇంటికి చేరే క్రమంలో మృత్యు ఒడిలోకి

మానకొండూర్, నవంబర్ 27: అరగంట అయితే ఇంటికి చేరుకుంటారనుకుంటుండగా, తండ్రీకొడుకుల ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోయాయి. ఆటోలో వెళ్తున్న తండ్రీకొడుకులను ఓ ఇసుక లారీ బలి తీసుకుంది. మండలంలోని రంగపేట శివారు కరీంనగర్– జమ్మికుంట రహదారిపై సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. స్థానికులు, పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామానికి చెందిన దర్పల్లి మొగిళి(40)ఆటో నడుపుతూ జీవిస్తున్నా డు. ఇతడి భార్య జ్యోతి గ్రామంలో మహిళా గ్రా మైఖ్య సంఘం అసిస్టెంట్ (వీవోఏ)గా పనిచేస్తుం ది. పదిరోజుల క్రితం జ్యోతి ఓ పాపకు జన్మనిచ్చింది. కాగా పాప పుట్టిన తరువాత జ్యోతి అనారోగ్యం బారిన పడడంతో చికిత్స కోసం ఆమెను కుటుంబసభ్యులు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించి చికిత్స చేయించారు. దాదాపు పది రోజులు చికిత్స అనంతరం జ్యోతిని వైద్యులు డిశ్చార్జి చేయగా సోమవారం హైదరాబాద్ నుంచి ఆమెను తీసుకొస్తున్నారు. ఈక్రమంలో జ్యోతి, ఆమె తల్లి కలిసి వారి స్వగ్రామమైన జమ్మికుంట మండలం తనుగులకు ఓ వాహనంలో వెళ్తున్నారు. వీరిని పంపించిన తరువాత వారి వెనుకాలే మొగిళి తన సొంత ఆటోలో కుమారుడు శివసాయి(11)తో కలిసి మామిడాలపల్లికి వెళ్తున్నాడు. ఈక్రమంలో రంగపేట వద్ద వీరు ప్రయాణిస్తున్న ఆటోను ఎదురుగా వచ్చిన ఇసుక లారీ ఢీకొట్టింది. ఈప్రమాదంలో ఆటో పూర్తిగా నుజ్జునుజ్జు కాగా తండ్రీకొడుకులు ఘట నా స్థలంలోనే మృతిచెందారు. మొగిళి భార్య, పాప వేరో వాహనంలో వెళ్లడంతో వారు ప్రాణాలతో బయటపడ్డారు. కాగా గ్రామానికి చెందిన దర్పల్లి మొగిళి, శివసాయి కుటుంబసభ్యులు, గ్రామస్తులు రంగపేట వద్ద రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఇక్కడి నుంచి మృతదేహాలను తరలించే ప్రసక్తి లేదని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఇసుక లారీలతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా.. ఎందుకు ఇసుక లారీలను నియంత్రించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ సీపీ ఘటనా స్థలానికి రావాలని పట్టుబడ్డారు. పోలీసులు ఎంత చెప్పినా గ్రామస్తులు, కుటుంబసభ్యులు ఆందోళన విరమించలేదు. న్యాయం జరిగే వరకు ఆందోళన విరమించేది లేదని భీష్మించుకు కూర్చున్నారు.



మొగిళి, శివసాయి (తండ్రీకొడుకులు) ఫైల్

# ఎన్టీపీసీలో కరెన్సీ కట్టలు

- కృష్ణానగర్‌లో ₹2 కోట్ల 18లక్షల 90 వేలు, బీ పవర్ హౌస్ వద్ద ₹50లక్షలు స్వాధీనం



పట్టుబడిన నగదును లెక్కిస్తున్న ఎన్నికల ఫయింగ్ స్క్వాడ్

జ్యోతినగర్, నవంబర్ 27: రామగుండం నియోజకవర్గంలో ఆదివారం రాత్రి ఎన్నికల సిబ్బంది నిర్వహించిన తనిఖీల్లో భారీగా నగదు పట్టుబడ్డది. ఎన్టీపీసీ కృష్ణనగర్‌లో ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది ₹2కోట్ల 18లక్షల 90వేల నగదు, రామగుండం బీ పవర్‌హౌజ్ వద్ద ₹50లక్షలను స్వాధీనం చేసుకున్నారు. సీ విజిల్ పోర్టల్ ద్వారా వచ్చిన ఫిర్యాదు మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ ఎన్టీపీసీ కృష్ణానగర్‌లో ఓ ఇంటిలో నిర్వహించిన తనిఖీల్లో ₹2కోట్ల 18లక్షల 90వేలు లభించిందని, ఎలాంటి ఆధారాలు లేనందున నగదును సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. నగదుతో పాటు జాతీయ పార్టీకి చెందిన కరపత్రాలు లభించినట్లు వెల్లడించారు. అలాగే రామగుండం బీ పవర్‌హౌస్ వద్ద ఎఫ్ఎస్‌టీ బృందం చేపట్టిన వాహన తనిఖీల్లో ₹50లక్షలు పట్టుకున్నట్లు తెలిపారు.

### ఓట్ల కొనుగోలుకు కాంగ్రెస్ కుట్రలు

అధికార దాహం కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలుపొందుటకు ఓటర్లను డబ్బులతో ప్రలోభాలకు గురి చేస్తుందని రామగుండం నగరపాలక డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు ఆరోపించారు. సోమవారం ఎన్టీపీసీలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాల్గో డివిజన్ కృష్ణనగర్‌లో ఆదివారం రాత్రి ఎన్నికల అధికారులు కాంగ్రెస్ పార్టీకి చెందిన ₹2 కోట్ల 18లక్షల 90వేలు పట్టుబడ్డాయని ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్ ఠాగూర్‌కు సంబంధించి వాటర్ బ్యాటిల్ బాక్స్‌లు కూడా ఉన్నట్లు తెలిపారు. అలాగే రామగుండం బీ పవర్‌హౌస్ వద్ద పట్టుబడ్డ ₹50వేలు కూడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సమీప బంధువుగా పేర్కొన్నారు. రామగుండంలో బీఆర్ఎస్ గెలుపు తథ్యమని తేల్చిచెప్పారు. ఇక్కడ కార్పొరేటర్లు రమణారెడ్డి, కుమ్మరి శ్రీనివాస్, కృష్ణవేణి ఉన్నారు.

# స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ సెంటర్ల పరిశీలన

రాంనగర్, నవంబర్ 27: నగరంలోని స్థానిక ప్రభుత్వ ఎస్సారార్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కరీంనగర్, చొప్పదండి, మానకొండూర్, హుజూరాబాద్, అసెంబ్లీ నియోజకవర్గాల కొరకు ఏర్పాటు చేసిన కౌంటింగ్ హాల్స్, స్ట్రాంగ్ రూంల భద్రతా ఏర్పాట్లను సోమవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి స్వయంగా పరిశీలించారు. పోలింగ్ ముగిసిన అనంతరం పోలైన ఈవీఎంల భద్రతకు నియోజకవర్గాల వారీగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ హాల్ వద్ద పూర్తి స్థాయిలో అవసరమైన పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. వీటి భద్రతకు కేంద్ర సాయుధ బలగాలను కేటాయించామన్నారు. విధుల్లో ఉన్న అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ నరేందర్, టూటౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాంచందర్ రావు, కేంద్ర సాయుధ బలగాలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.